## పీలేరు రేంజి పరిధిలోని వాగళ్లు బీటు పరిశీలన



**పీలేరు, మే 3 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పీలేరు రేంజి, వాగళ్ల బీటు పరిధిలో మారెళ్ల రిజర్వు, కంపార్టుమెంటు నెంబరు 4 గుర్రాలరేవు ప్రవేశంలో 20 హెక్టార్లు, ఎన్‌టీఎస హెచ్‌ఎస్ ప్లాంటేషన్ ను 2018-19 సంవత్సరంలో 22,220 మొక్కలు నాటి ప్లాంటే షన్ రైజ్ చేయడమైంది. ప్రస్తుతం 2022-23 సంవత్సరంలో 3వ సంవత్సరం మెయిన్స్‌ను బుధవారం అడిషినల్ ప్రిన్సిపాల్ చీఫ్ కాన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్టు బికే. సింగ్ ఐఎఫ్ఎస , ఏపీ గుంటూరు , చీఫ్ కాన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్టు నాగేశ్వరరావు తిరుపతి సర్కిల్ తిరుపతి, అన్నమయ్య జిల్లా అటవీశాఖ అధికారి వివేక్ ఐఎఫ్ఎస్ తనికీచేశారు. వారి వెంట రామ్లానాయక్ అటవీ క్షేత్రాధికారి పీలేరు, రేంజి సిబ్బంది ఉన్నారు.

## తహశీల్ధారుకు సన్మానం



**పీలేరు, మే 3 ప్రభాతవార్త:**

స్తానిక తహశీల్దారు కార్యా లయంలో తహశీల్దారు ప్రదీప్‌కు బిస్మిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు బోదేషా ఆధ్వర్యంలో బాధ్యతలు చేపట్టిన తహశీల్దారుకు ఘనంగా బుధవరాం సన్మానం చేశారు. బిస్మిల్లా ఆటో యూనియన్ పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు ఖాసీం సాహెబ్, వెంకటేష్, రాజేంద్ర, శివ నాయక్, సహ దేవ, నాగరాజ, తదితర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వార్షికోత్సవం



**పీలేరు, మే 3 ప్రభాతవార్త:**

స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా వార్షికోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిధిగా స్తానిక శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి హాజరై విద్యార్తులకు విద్యను గురించి చదువు వల్ల కలిగే లాభాలుగురించి వివరించారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్, జడ్పీటీసీ పద్మజాలోకవర్ధన్‌తో పాటు కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

**పీలేరు, మే 3 ప్రభాతవార్త:**

స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కంభం సతీష్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు మండల స్థాయి అధికారులు తప్పని సరిగా హాజరుకావాలని కోరారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి



**పీలేరు, మే 3 ప్రభాతవార్త:**

ఈనెల 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని సీనియర్ సివిల్‌జడ్జి ఎన్.శ్రీనివాసనాయక్ అన్నారు. బుధవారం స్థానిక కోర్టు ఆవరణంలో న్యాయవాధులకు, పోలీసులకు, అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా జడ్జి మాట్లాడుతూ కక్షిదారులకు రాజీ మార్గమే రాజమార్గమని ఇరువర్గాలను ఒప్పించి లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కార మయ్యేందుకు కషిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీపీ శారద, బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్సారీ, సీఐలు మోహన్‌రెడ్డి, గురు ప్రసాద్ పాల్గొన్నారు.

## కార్యకర్తను పరామర్శించిన చదిపిరాళ్ల భూపేష్



**జమ్మలమడుగు, మే 3, ప్రభాతవార్త:**

అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మైలవరం గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త ఏసోబును బుధవారం జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఏసోబు యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

**మదనపల్లెక్రైం, మే 3 ప్రభాతవార్త :**

కారులో కర్నాటక మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి అతని నుంచి నాలుగు మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొన్నట్లు వన్‌టౌన్ పోలీసులు చెప్పారు. కడప పట్టణంలోని కోఆపరేటీవ్ కాలనీకి చెందిన సీవి సుదీర్‌కుమార్ రెడ్డి వ్యాపారం చేస్తుండేవాడు.ఈ నేపథ్యంలో బుధవారం బెంగుళూరు నుంచి కారులో నాఉలగు మద్యం బాటిళ్ళు తీసుకొస్తుండగా పట్టణ సమీపంలోని నక్కల దిన్నె వద్ద వన్‌టౌన్ పోలీసులు పట్టుకొన్నారు. ఈ కేసులో నిందితున్ని రిమాండ్‌ఉ తరలించి వామనంతో సహా మద్యాన్ని సీజ్ చేసినట్లు ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు. కర్నాటక ఎన్నికలు నేపథ్యంలో వాహన తనిఖీలను ముమ్మరం చేస్తున్నామన్నారు. నగదు, మద్యం పంపిణీ సామాగ్రిపై దృష్టి సారించి తనిఖీలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## మద్దిరేవుల సింగల్ విండో అధ్యక్షుడిగా సిద్దక రామచంద్రారెడ్డి

– ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన సిద్దక రామచంద్రారెడ్డి



**లక్కిరెడ్డిపల్లె, 3, ప్రభాతవార్త:**

మద్దిరేవుల సింగల్ విండో అధ్యక్షుడిగా సిద్దక రామ చంద్రారెడ్డి బుధవారం ఎంపికయ్యా రు. ఈ సందర్భంగా వైఎస్‌ఆర్‌సీపీకి తాను చేసిన సేవలను గుర్తించి నాకు ఈ పదవి బాద్యతలు అప్పజెప్పిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మద్దిరేవుల సింగల్ విండో అధ్యక్షులుగా సిద్దక రామచంద్రారెడ్డిని ఎంపిక చేయడం పట్ల ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నాకు ఈ పదవి లభించడానికి కృషి చేసిన పార్టీ కార్యకర్త లకు, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాపై ఎంతో నమ్మకంగా ఈ పదవిని ఇచ్చినందుకు బాధ్యతగా వ్యవహరించిరైతులకు మేలు చేకూర్చే విధం గా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేఎస్‌ఆర్ వల్లీ, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, రేపన వెంకటేష్, గురుమూర్తి, చిన్నరాయుడు, సిద్దక చిన్నపరెడ్డి, సిద్దక సుబ్బారెడ్డి, తమ్మిశెట్టి భాస్కర్, మహేశ్వరరెడ్డి, ప్రతాప్, రామాంజులరెడ్డి, జయకృష్ణ, రామసుబ్బారెడ్డి, బాబుల్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## నలుగురు వ్యక్తులపై కేసు నమోదు

**కలకడ, మే 3 ప్రభాతవార్త:**

మండలంలోని కదిరాయచెరువు గ్రామంలో నివాసం ఉంటున్న కోటకొండ వెంకటేష్ అదే గ్రామానికి చెందిన ఉసిరికాయల శ్రీనాథ్‌కు గతంలో భూమి తగాదాలు ఉండేవని మేనెల 1వ తేదీ సాయంత్రం శ్రీనాథ్ జేసీబీతో పొలం పనులు చేయబోతుండగా అది తెలిసిన వెంకటేష్ అక్కడికి వచ్చి నాపొలంలో ఎలాంటి పనులు చేయవద్దని జేసీబీని అడ్డుకున్నారు అదే సమయంలో శ్రీనాథ్, అతని భార్య సుజాత, తమ్ముడు వెంకటరమణ అతని బంధువులు మల్లికార్జున కలిసి రాళ్లతో వెంకటేష్‌పై దాడి చేశారని వారికి భయపడి వెంకటేష్ కదిరాయచెరువు గ్రామానికి చేరుకుని ఉండగా సాయంత్రం 6గంటలకు నలుగురు వెంకటేష్‌పై కర్రలతో దాడిచేస్తూ ఉండగా అదే గ్రామంలో ఉంటున్న శ్రీరాములు వెంకటరమణ పెద్దమనుషులు వారిని అడ్డుకోగా వారిని లెక్కచేయలేదని వెంకటేష్ కలకడ పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఆనలుగురిపై కేసునమోదుచేసినట్లు హెచ్‌సీ ఎన్.రెడ్డిబాబు తెలిపారు.

## నిబంధనలకు లోబడి పాఠశాల

### స్కూల్ ఛైర్మన్ శ్రీపతిరెడ్డి

**పీలేరు, మే 3 ప్రభాతవార్త:**

స్థానిక దొడ్డిపల్లె పంచాయతీ జేవీఆర్ నగర్‌లో నిర్వహించబోతున్న తపస్య స్కూల్‌కు అన్ని విధాలుగా ఓపెనింగ్ పర్మిషన్ ఆర్‌జేడీ(ప్రాంతీయ సంచాలకులు కడప) అనుమతి ఉంది. అయితే స్తానికంగా ఉన్న కొందరులు వ్యక్తులు ఏదో ఒక ఆర్గనైజేషన్ పేరుతో తప్పుడు ప్రకటనలు చేస్తూ తమ స్వప్రయోజనాల కొరకు మా సంస్థ విద్యార్తులు వారి తల్లిదండ్రులను తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని తెలి పారు. ఈవిషయమై బుధవారం పాఠశాల యాజమాన్యం స్తానిక ఎంఈఓ, సీఐపీలేరు ఎస్పీ అన్నమయ్య జిల్లా వారికి ఫిర్యాదు చేశామన్నారు. విద్యార్తుల తల్లిదండ్రులు తప్పుడు ప్రకటనలకు మోసపోవద్దని విన్నవించారు.

## విశాఖ ఉక్కుపై జగన్ స్పష్టమైన వైఖరి తెలపాలి : డీవైఎఫ్ఐ

**జమ్మలమడుగు, మే 3, ప్రభాతవార్త:**



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విశాఖ ఉక్కుపై స్పష్టమైన వైఖరి తెలపాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. కమ్యూనిస్టు పార్టీలు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ ఇచ్చిన ఆందోళనలను భగ్నం చేసేందుకు ప్రభుత్వం ఉద్మ నాయకులను ముందస్తు నోటీసులు ఇవ్వ డాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వం ఒక వైపు విశాఖ ఉక్కు మంది అని చెబుతూనే ప్రైవేటీకరణ చేస్తున్న కేంద్రంపై మాట్లాడకుండా విశాఖ ఉక్కు కాపాడుకకుందాం అని పోరాడుతున్న నాయకులను అరెస్టులు, నోటీసులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పరోక్ష మద్దతు అని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని కాపాడుకుంటామన్నారు. విభజన హామీలు కడప ఉక్కుకు నిధులు కేటాయించాలన్నారు. రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలు కేంద్రంపై పోరాడాలన్నారు.

## ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటు పరం చేసే ఆలోచన విరమించుకోవాలి : సీపీఐ




**జమ్మలమడుగు, మే 3, ప్రభాతవార్త:**

32 మంది బలిదానాలతో సాధించుకునే ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడితే ఊరుకోమని సీపీఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక జమ్మలమడుగులోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రానికి గుండెకాయ లాంటి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కట్టపెట్టాలని అనేక ప్రయత్నాలు చేస్తోందని ఎంతో మంది ప్రాణ త్యాగాలతో సాధించుకునేందుకు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని లాభాల బాటలో నడుస్తున్నప్పటికీ ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలనుకోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. వేలాది మంది కార్మికుల రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని వెంటనే కేంద్ర ప్రభుత్వం ఈ విధానానికి స్వస్తి పలకాలని అందుకు జగన్ మోహన్‌రెడ్డి కృషి చేయాలని వారు అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు ఈ విధానాన్ని వ్యతిరేకించి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కార్పొరేట్ శక్తులకు అమ్మే ఆలోచనను విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు కృష్ణారెడ్డి, శ్రీను, హనుమంతు, ప్రభాకర్ నంద, నాగేంద్ర, బాషా పాల్గొన్నారు.

## మైనర్లకు ఎస్సై జయరాములు కౌన్సెలింగ్

**కడప క్రైం, మే 3, ప్రభాతవార్త:**



కడప నగరం వక్కలపేటలో మైనర్ బాలురు డ్రైవింగ్ చేస్తున్న వారికి బుధవారం టుటౌన్ ఎస్సై జయరాములు కౌన్సెలింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ మైనర్ల బాలలకు బైకులు ఇవ్వరాదని సూచించారు. మొదటిసారి కావడంతో కౌన్సెలింగ్ ఇచ్చి పంపించామన్నారు. మరోసారి పునరావృతం అయితే కేసులు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జమ్మలమడుగు టు వేళాంగణి

– ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసిన ఆర్టీసీ

**జమ్మలమడుగు, మే 3, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు నఉంచి వేళాంగణికి బస్సు ఏర్పాటు చేయడం జరిగిందని జమ్మలమడుగు అసిస్టెంట్ డిపో మేనేజర్ పెద్దిరాజు బుధవారం తెలిపారు. జమ్మలమడుగు నుంచి ఈనెల 12వ తేదీ సాయంత్రం 4 గంటలకు బయలుదేరి వేళాంగణికి 13వ తేదీ ఉదయం 6 గంటలకు చేరుకుంటుందని తిరిగి వేళాంగణి నుంచి 14వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి 15 ఉదయం 5 గంటలకు చేరుకుంటుందన్నారు. జమ్మలమడుగు నుంచి వేళాంగణికి రూ.2630 ఛార్జి అని తెలిపారు. ఈ అవకాశాన్ని జమ్మలమడుగు పట్టణ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రాష్టానికే తలమానికం విశాఖ ఉక్కు



**బద్వేలు, మే 03 ప్రభాతవార్త :**

రాష్ట్రానికే తలమానికం విశాఖ ఉక్కు పరిశ్రమ అని, అలాంటి పరిశ్రమను ప్రైవేటీకరణ చేయడం నిలిపివేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ అన్నారు. ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణపై వామపక్షాలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వీరశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు అమ్ముడుపోయి ఆంధ్ర పౌరుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తుందన్నారు. దేశంలో ఉన్న అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేశారని, దేశ ప్రయోజనాల కంటే అంబానీ, ఆదానీల అభివృద్ధే తమకు ముఖ్యం అన్నట్లుగా బిజెపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ఉక్కు పరిశ్రమ కేంద్ర ప్రభుత్వం అడ్డగోలుగా ప్రైవేటీకరణ చేస్తుంటే విశాఖపట్నం కేంద్రం ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కార్మికులు 800 రోజుల పైబడి ఉద్యమం చేస్తుంటే తమకు ఏమీ పట్టనట్లు తమ ప్రయోజనాలే ముఖ్యంగా రాష్ట్రంలో వ్యవహరించడం సిగ్గుచేటని మండి పడ్డారు. ఇప్పటికైనా కేంద్రంలో ఉన్న పెద్దలు, రాష్ట్రంలోని నాయకులు ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను నిలిపివేసి రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్ర బాబు, ఏరియా కార్యదర్శి చంద్రమోహన్‌రాజు, జి.వి. నరసింహులు, రమణ, బాబు, నగేష్, పెంచలయ్య, చిన్ని, నాగరాజ, నరసిం హ, రవీంద్ర, శ్రీను, నాగ సుబ్బయ్య, సుబ్బారెడ్డి

## విశాఖ స్టీల్ పోరాటానికి మద్దతుగా అఖిలపక్షం ఆందోళన




**పోరుమామిళ్ళ రూరల్, మే 3ప్రభాతవార్త:**

విశాఖ ఉక్కు పరిశ్రమను ఆపాలని, గత 800 రోజులుగా ఉక్కు పరిశ్రమ కార్మికులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా వామపక్ష కార్మిక సంఘాలు తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా బుధవారం పోరుమామిళ్ళ పట్టణం, అంబేద్కర్ సర్కిల్‌లో చేపట్టిన ఆందోళనకు, మద్దతుగా కాంగ్రెస్ పార్టీ కూడా పాల్గొనడం జరిగింది. ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రవి. ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్, కాంగ్రెస్ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ అన్వర్‌లు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వ ఆస్తులను తమ సొంత మిత్రులకు ధారాదత్తం చేసే క్రమంలో విశాఖస్టీల్‌పై కూడా వారు డేగ కన్ను పండిదని ఎద్దేవా చేశారు. విశాఖ స్టీల్‌పై వారి వైఖరి ప్రజలకు తెలపాలని వారు కోరారు. మీ వైఖరులతో విసిగి వేసారిన ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు త్వరలోనే బుద్ధిచెప్తారని వారు హెచ్చరించారు. కా ంగ్రెస్ నాయకులు బుడిగి శ్రీను, ఇన్సాఫ్ నాయకులు చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

### వైద్యులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో పని చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రక్రియ చేపట్టడం, మాతృ, శిశు మరణాల సంఖ్యను తగ్గించడం, 104 వాహనాల షెడ్యూలు, తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలు, ఆరోగ్యశ్రీ పథకం అమలు, ఆయుష్మాన్ భారత్ అమలు తదితర ఆరోగ్య సేవలపై వైద్యాధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌ను జిల్లాలోని అన్ని మండలాల్లో సక్రమంగా అమలయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ సచివాలయం వారీగా జన సంఖ్యను పరిగణలోకి తీసుకుని ఆరోగ్య సమస్యలను గుర్తించాలన్నారు. ఏఎన్ఎం, ఆశ, సిహెచ్ఓ లతో ప్రతివారం సమావేశం ఏర్పాటు చేసుకొని ఆరోగ్య కేంద్రాల పరిధి లో చేపట్టాల్సిన చర్యలపై తగు సూచనలు చేయాలని చెప్పారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని రకాల సీజనల్ డ్రగ్స్ ను అందుబాటులో ఉంచాలన్నారు. ఆరోగ్య కేంద్రాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని వచ్చిన రోగులతో ఆప్యాయంగా పలకరించి వైద్య సేవలు అందించాలని అన్నారు.

## విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా రాస్తారోకో

### అరెస్ట్‌లకు ఖండన



**రాయచోటి టౌన్, మే 3ప్రభాతవార్త:**

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న రాస్తారోకోలను అడ్డుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ నిర్బంధం ప్రయోగించి అరెస్ట్‌లు చేయడాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు ఉద్యమానికి నాయకత్వం వహించి నడపాల్సిందిపోయి నిర్బంధానికి పూనుకోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకో కార్యక్రమం జగరనీకుండా పోలీసులు అడ్డుకొని అరెస్ట్‌లు చేశారని ప్లాంట్ పరిరక్షణకు పోరాడుతున్న వారిపై నిర్బంధం ప్రయోగించి కేంద్ర బిజెపి ప్రభుత్వ కుయుక్తులకు రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు పలకడం గర్హనీయమన్నారు. 811 రోజులుగా కార్మికులు తమ నిరసనలను తెలియజేస్తూ ఉన్నారని, ఈ పోరాటానికి సంఘీభావంగా రాష్ట్ర వ్యాప్తంగా ట్రేడ్ యూనియన్లు, వామపక్షాలు, ప్రజా సంఘాలు మే 3వ తేదీన చేపట్టిన రాస్తారోకోలు జరగకుండా ముందు రోజు రాత్రి నుండే ట్రేడ్ యూనియన్‌లు, ప్రజా సంఘాల నాయకులను హౌస్ అరెస్ట్‌లు చేశారని, ఈ అరెస్ట్‌లను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వివరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించి స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న కార్మిక, ఉద్యోగ సంఘాలతో, రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం జరిపి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని హితవు పలికారు.

## అమృతేశ్వరుని చూడతరమా

### అష్టాదశ శక్తి పీఠాలతో శివ లింగాలు



ప్రొద్దుటూరు పట్టణ పరిదిలోని పెన్నానది తీరానా అత్యంత విశాలమైన ఆల్లాదకరమైన వాతావరణంలో 120 అడుగుల ఎతైన అమృతేశ్వరస్వామి విగ్రహాన్ని పట్టణంలోని అన్ని మతాలకు సంబంధించిన వార సహకారంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించారు. దేశంలో ఉన్న అష్టాదశ శక్తి పీఠాలు, ద్వాదశ జ్యోతిర్లింగాలను ఒకచోట భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఘనత ప్రొద్దుటూరు ప్రజలకే దక్కింది.

**దర్శించుకోవాలంటే:**

కడప జిల్లాలో మైదుకూరు నుంచి 20 కి.మి.ల దూరం, ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్ వద్ద 7 కిలోమీటర్లు, వుంటుంది. ప్రొదు ్దటూరులో ఉన్న ఆర్యవైశ్యులు భగవంతుని కృపకు పాత్రులయేందుకు ఎంత పెద్ద ఎత్తునైనా అభివృద్ధి చేసేందుకు ముందుకు వస్తుంటారు. ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో వారి వ్యాపారాలు చేసుకుంటూ ఆర్యవైశ్యులు ఏదైనా సాధిస్తారన్న నమ్మకం ప్రజల్లో కలిగే విధంగా వారు నడుచుకుంటూ ఉంటారు. ఇందులో భాగంగా ప్రతి ఏడు అమృతేశ్వరస్వామి ఉత్సవాలు అధ్యక్షుని ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహిస్తుంటారు. స్వామి పక్కనే అయ్యప్ప దేవాలయం చూపరులను కట్టిపడేసే విధంగా, కేరళలో వెలసిన అయ్యప్ప దేవాలయం భక్తులకు దర్శనమిస్తుంది. ఆలయ నియమ నిబంధనలకు లోబడి ఇక్కడ భక్తులు ప్రవర్తించడం విశేషం. పేద ప్రజలు శక్తిపీఠాలను దర్శించుకోలేక, దర్శించుకోవాలనే కోరిక ఉన్న వారికి అమృతేశ్వర స్వామి వారి కోర్కెలు తీర్చడంలో ముందుంటారు. ఆయా ప్రదేశాలకు వెళ్ళి శక్తింపీఠాలను తీసుకొని వచ్చి వేదమంత్రోచ్చారణల మధ్య ఒక్కో దేవతకు ఒక్కోరీతిలో ప్రాణ ప్రతిష్ట నింపారు. రాయలసీమ పరిధిలోనే ఇలాంటి దేవాలయం ఏర్పాటు చేయడం ఇదే ప్రప్రధమమని భక్తులు చెబుతున్నారు. శివరాత్రి రోజున భక్తజనంతో దేవాలయం కిక్కిరిసిపోతుంది. రెండు లక్షలమందికిపైగా స్వామిని దర్శించుకుంటారు. అదే రోజు అందరికీ ప్రసాదాలు ఏర్పాటు చేయడంతో కమిటీ ముందుంటుంది. ప్రతి రోజూ దూర ప్రాంతాల నుంచి అమృతేశ్వరస్వామిని దర్శించుకొనేందుకు భక్తులు తరలి వస్తుంటారు. దాతల సహకారంతో రూ 3 కోట్ల వ్యయంతో స్వామిని రూపుదిద్దడం మహానందం. అలాగే స్వామి అవరణంలో ఆంజనేయస్వామి తోకతో ఒగుహను ఏర్పాటుచేసి రామలక్ష్మణులు నిద్రిస్తుండగా ఆంజనేయస్వామి దానిపై కూర్చొని కాపలాగా ఉన్నట్లు ఏర్పాటు చేయడం రామభక్తులకు విశేషంగా ఆకర్షిస్తోంది. అలాగే ఎక్కడా లేని విధంగా మరకత లింగాన్ని జ్యోతిర్లింగాల మధ్యలో ఏర్పాటు చేయడం భక్తులు తన్మయత్వంతో దర్శించుకొని మునిగి తేలుతున్నారు. కేరళ నుంచి మంగళ వాయిద్యాలతో ప్రొదు ్దటూరు పట్టణంలోని ప్రతి వీధి భక్తుల దర్శనార్థం తిప్పుతూ అత్యంత వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తూ ఉంటారు. **– ప్రొద్దుటూరు అర్బన్, ప్రభాతవార్త:**

## రాత్రి భోజనంలో ఆరోగ్యకరమైన ప్రత్యేక వంటకం దాల్‌సూప్



దాల్ సూప్..ఓ ప్రత్యేకమైన, ఆరోగ్యకరమైన వంటకం. ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం. దీనిని సులభంగా, త్వరగా వంటింట్లో ఉండే వస్తువులతో తయారు చేసుకోవచ్చు. దీని తయారీ, ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.

శరీర నిర్మాణంలో ప్రోటీన్ ప్రధానపాత్ర పోషిస్తుంది. కండరాలను నిర్మించడం, దెబ్బతిన్న కణాలను రిపేర్ చేయడం ప్రోటీన్ ఎంతో సహాయపడుతుంది. బరువు తగ్గేందుకు, ఫిట్‌నెస్ పెంచడంలో, ఎక్కువ సేపు నిండుగా ఉండేందుకు ప్రోటీన్ ఉపయోగిస్తాం. ఇన్ని ఉపయోగాలున్న ప్రోటీన్లను మనం పొందుటకు దాల్ సూప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ముఖ్యంగా రాత్రిపూట భోజనంలో ఈ దాల్‌సూప్ బాగా తోడ్పడుతుంది.

ఉత్తమమైన విషయం ఏమిటంటే..ఈ పప్పు సూప్ సాధారణ పదార్థాలు, తక్కువ నూనె లేదా వెన్నతో తయారు చేస్తారు. ఇది పూర్తిగా ఆరోగ్యకరమైనది. కాబట్టి, మంచి ఆరోగ్యం కోసం ఈ అధిక-ప్రోటీన్ పప్పు సూప్‌ను తింటే ఎంతో మేలు జరుగుతుంది.

**దాల్ సూప్ ఎలా తయారు చేస్తారు?**

దాల్ సూప్‌ను వంటగదిలో లభించే సాధారణ పదార్థాలతో తయారు చేస్తారు. పప్పు సూప్ చేయడానికి మీరు వెన్న లేదా నూనె, ఉల్లిపాయ, క్యారెట్, మసాలా దినుసులు, ఉడికించిన పప్పులను ఉపయోగిస్తారు. సాధారణ పదార్థాలతో ఇంట్లోనే పప్పు సూప్‌ను త్వరగా మరియు సులభంగా తయారు చేసే విధానాన్ని ఆమె వివరించారు.

**దాల్ సూప్ తయారీ విధానం**

1. ముందుగా నాన్ స్టిక్ పాన్‌లో వెన్నను కరిగించుకోవాలి. జీలకర్ర వేసి చిటపటలాడనివ్వండి. ఇది పూర్తయిన తర్వాత, తరిగిన ఉల్లిపాయలు వేసి కొద్దిగా ఉడకనివ్వాలి. తర్వాత ఒక కప్పు తరిగిన క్యారెట్ జోడించాలి. అవి మెత్తబడడం ప్రారంభించిన తర్వాత, అదే పాన్‌లో ఒక కప్పు మసూర్ పప్పు లేదా ఎర్ర పప్పు జోడించండి. దీన్ని ఒకటి లేదా రెండు నిమిషాలు వేయించాలి.

2. తర్వాత నల్ల మిరియాలు, ఉప్పు, కూరగాయల స్టాక్ క్యూబ్ పౌడర్ వంటి సుగంధ ద్రవ్యాల పొడిని కలపాలి. నీళ్లు పోసి మళ్లీ కలపాలి. తక్కువ మంటపై ఉడికించాలి లేదా ప్రెజర్ కుక్కర్‌ని ఉపయోగించవచ్చు. కుక్కర్ ఉపయోగించినట్లయితే.. ఒక విజిల్ వచ్చే వరకు లేదా పప్పు మెత్తబడే వరకు ఉడికించాలి.

3.మిశ్రమాన్ని స్టౌ మీద నుంచి దించి చల్లబర్చాలి. ఈ మిశ్రమాన్ని గ్రైండర్‌లో వేసి రుబ్బుకోవాలి. తర్వాత మళ్లీ అదే పాన్‌లోకి తీసుకోవాలి. ఎక్కువ చిక్కగా అనిపిస్తే.. మరికొంత నీటిని జోడించి పల్చగా చేసుకోవాలి. దీనికి నల్ల మిరియాలు, వెన్నతో కలిపి బ్రెడ్‌తో కలిపి సర్వ్ చేసుకోవాలి.



## నూతనంగా నిర్మిస్తున్న శ్రీలక్ష్మినరసింహస్వామి



**రామసముద్రం, మే 3 ప్రభాతవార్త :**

రామసముద్రం మండలం ఎలువా నెల్లూరు గ్రామంలో నూతనంగా నిర్మి స్తున్న శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయా నికి ఎమ్మెల్యేనవాజ్‌బాషా సహకారంతో ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి బుధవారం రూ.రెండులక్షలు విరాళం అందజేసినట్లు నిర్వాహకులు సర్పంచ్ తెలిపారు. సర్పంచ్ శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కత్తి వాలెప్ప, గంగప్ప, రాజప్ప, ఈశ్వర్‌లతో పాటు ప్రజలు ఎమ్మెల్యే, ఎంపిలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. గతంలో కూడా ఎంపి రూ.50వేలు అందజేసి నట్లు తెలిపారు.

## నూతన ఎస్‌ఐగా చంద్రశేఖర్ బాధ్యతలు

**రామసముద్రం, మే 3 ప్రభాతవార్త :**



మండలంలోని నూతన ఎస్‌ఐగా చంద్రశేఖర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఇదివరలో పనిచేసిన ఎస్ఐ రవీంద్రబాబు బదిలీ పై పిటిఎం మండలానికి వెళ్ళారు. మదనపల్లెలోని తాలూకాలో పని చేస్తున్న చంద్రశేఖర్‌ను బదిలీపై స్థానిక ఎస్‌ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విలే కర్లతో మాట్లాడుతూ మండలంలో కోడిపందాలు, అసాంఘీక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పిల్లలకు ద్విచక్రవాహనాలు ఇచ్చిన వాహనదారుల యజ మానులపై కేసులు పెడుతామని హెచ్చరించారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**రామసముద్రం, మే 3 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నేడు సర్వసభ్య సమావేశం జరుగనున్నట్లు బుధవారం ఎంపిడిఓ సురేష్‌బాబు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అభివృద్ది చేసిన కార్యక్రమాలు, చేయాల్సిన అభి వృద్ధి కార్యక్రమాలపై చర్చించనున్నట్లు తెలిపారు. సమావేశానికి మండలస్థాయి, పంచాయితీ అధికారులు, సర్పంచ్‌లు, ప్రతి ఒక్కరూ హాజరు కావాలని తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మిషన్లు ప్రారంభం

**వేంపల్లె, మే 3, ప్రభాతవార్త :**

2023-24 విద్యా సంవత్సరానికి బిఏ, బిఎస్సీ, బికామ్ విభాగాల్లో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని బుధవారం వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యోగాంజనేయులు తెలిపారు. సైన్స్ విభా గంలో బిఎస్సీ కంప్యూటర్ సైన్స్, బిఎస్సీ, ఎమ్మెస్సీ, బిఎస్సీ, బిజడ్సీ ఆర్ట్స్ విభాగంలో బికామ్ కంప్యూటర్ అప్లికేషన్, బిఏ, హెచ్‌ఈసీ, హెచ్‌పి స్పెషల్ ఇంగ్లీష్ గ్రూపులు ఉన్నాయని తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధిం చిన విద్యార్థులు ఇక్కడ ప్రవేశాలు పొందేందుకు సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఇతర వివరాలకు అడ్మిషన్ కన్వీనరు నాగేంద్ర సెల్ నంబరు 9491947599, వెంకట సుబ్బారెడ్డి సెల్ నంబరు 6281129818ను సంప్రదించాలని సూచిం చారు. అడ్మిషన్లు పొందేందుకు విద్యార్థి సంబంధిత సర్టిఫికెట్లు, జిరాక్సు కాపీ లను వెంట తీసుకురావాలని కోరారు.

## నిత్య జీవితంలో శాస్త్ర సాంకేతిక విజ్ఞానం అవసరం



**వేంపల్లె, మే 3, ప్రభాతవార్త :**

నిత్య జీవితంలో శాస్త్ర, సాంకే తిక విజ్ఞానం ఎంతో అవసరమని వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యో గాంజనేయులు అన్నారు. బుధవారం వేంపల్లెలోని కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఓబుళరెడ్డి ఆధ్వ ర్యంలో విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక విజ్ఞానం ఆవశ్యకత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సామాజిక, ఆర్థికాభి వృద్ధిలో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం ఆవశ్యకతను గుర్తింఇ జాతీయ శాస్త్ర సాం కేతిక విధాన తీర్మానాన్ని ప్రవేశపెట్టారన్నారు. అత్యధిక మానవవనరులు, సహజ వనులు కలిగిన భారతదేశంలో శాస్త్ర సాంకేతిక రంగం పురోభివృద్ధి సాధించే దుకు ఆవశ్యకమైన విద్య, సాంకేతిక శిక్షణ కల్పనల దిశగా ఏర్పాట్లు చేశారని తెలిపారు. శాస్త్ర సాంకేతిక అభివృద్ధి చెందక ముందు, తరువాత మానవ వికాసం ఎలా జరిగిందో విద్యార్థులకు వివరించారు. వైద్య, విద్య, వ్యవసాయ, బ్యాంకింగ్ రంగాలలో శాస్త్ర, సాంకేతిక లాభ, నష్టాలపై స్పష్టత కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాజారెడ్డి, వినోద్ పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే ఉజ్వలభవిష్యత్తు

**- ఎమ్మెల్యే చింతల**



**కలికిరి, మే 3, ప్రభాతవార్త:**

క్రమ శిక్షణతో విద్యను అభ్య సిస్తే ఉన్నత శిఖరాలకు ఎదగడమే కాకుండా మంచి ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం కలికిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూలో ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యను అభ్యసించిన విద్యార్థులకు మాత్రమే అతి పిన్న వయసులోనే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రిన్సిపల్ శ్రీనివాసులు మాట్లా డుతూ కళాశాల ప్రవేశ పరీక్షకు విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇస్తున్నట్లు తెఇపారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంగయ్య, తహసీల్దార్ భాగ్యలత, కలికిరి మండల ప్రత్యేక ఆహ్వానితులు శివయోగి శివాజీ, పాలిటెక్నిక్ కాలేజీ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్‌జడ్జిగా మంజులత

**మదనపల్లెక్రైం, మే 3 ప్రభాతవార్త :**

మదనపల్లె ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జిగా అరవీటి మంజులత బుధ వారం బాధ్యతలు చేపట్టారు. గుంటూరుజిల్లా గురజాలలో పనిచేస్తున్న ఈమె మదనపల్లె కోర్టుకు బదిలీపై వచ్చారు. కాగా ఇక్కడ పనిచేస్తున్న జి.శ్రీనివాసరెడ్డి ఇటీవల తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం కోర్టుకు బదిలీపై వెళ్ళిన విషయం తెలిసిందే. ఈయన స్థానంలో మంజులత బాధ్యతలు స్వీకరించారు.

## జిల్లా ఆసుపత్రిలో అనాధ వృద్దురాలి మృతి

**మదనపల్లెక్రైం, మే 3 ప్రభాతవార్త :**

జిల్లా ఆసుపత్రిలో బుధవారం గుర్తు తెలియని ఓ అనాధ వృద్దురాలు మృతి చెందింది. పిటిఎం మండలం మల్లెల గ్రామానికి చెందిన గౌరమ్మ ఇటీవల ఆప స్మారక స్థితిలో పడి ఉండగా స్థానికులు మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలిం చారు. అయితే ఆమె కోమాలోకి వెళ్ళింది. కాగా బాధితురాలి పరిస్థితి విషమంగా మారడంతో మృతి చెందింది. అనంతరం ఆసుపత్రి సిబ్బంది మృతదేహాన్ని తీసుకెళ్ళి మార్చురీలో ఉంచారు. ఈమె సంబంధీకులు ఎవరైనా ఉంటే వెంటనే జిల్లా ఆసుపత్రికి రావాలని మెడికల్ సూపరింటెండెంట్ పద్మాంజలీదేవి కోరారు. అయితే కుటుంబీకులు గౌరమ్మకు చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తీసుకొచ్చి ఇక్కడే వదలిపెట్టి వెళ్ళినట్లు సమాచారం. దాంతో ఆమె మరణించినట్లు ఆసుపత్రి సిబ్బంది తెలిపారు.

## వేంపల్లెలో తులసిరెడ్డిని కలిసిన చీకటి చార్లెస్

**కడప వైద్యవిభాగం, మే 3, ప్రభాతవార్త:**



డీసీసీ అధ్యక్ష పదవికి తాను కూడా పోటీలో ఉన్నానని ఒక అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ తెలి పారు. ఈ సందర్భంగా బుధవారం వేంపల్లెలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా ఛైర్మన్ తులసిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. నేను పార్టీకి చేసిన సేవలను గుర్తించి నాకు అవకాశం కల్పించాలని కోరారు. అంతే కాకుండా నాకూ పార్టీలో ఉన్న విభాగాల సంఘాల మద్దతు ఉందని, మీరు అవకాశం కల్పిస్తే పార్టీలో అందరినీ కలుపుకొని పార్టీ బలోపేతం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు పాలగిరి శివ, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మామిళ్ల బాబు పాల్గొన్నారు.

## 40ఏళ్లుగా జరగని అభివృద్ధి నాలుగేళ్లలో జరిగింది

**ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి**

**పెద్దమండ్యం ఏప్రిల్ 3 ప్రభాతవార్త**



నలభై స ంవత్సరాల్లో జరగని అభివృద్ధి ఈనాలుగు సంవత్సరాల్లో జరి పించడం జగనన్నకే సాధ్యం అని ఎమ్మె ల్యే ద్వారకనాథరెడ్డి అన్నారు. బుధ వారం మండలంలోని వాలంటీర్లతో సమా వేశం నిర్వహించి వాలంటీర్లు జగన్ అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి జగనేమననమ్మకం, జగనే మన భవిషత్తు అని వివరంగా చెప్పాలని అన్నారు. ప్రజాప్రతినిధుల కంటే వాలంటీర్లే జగన్‌కు ఎక్కువ ప్రేమ అన్నారు. మళ్ళీ నన్ను ఎమ్మెల్యేగాను జగన్‌ను ముఖ్య మంత్రిని చేయాల్సి బాధ్యత వాలం టీర్లదేనని అన్నారు. ఎంపిపి పూర్ణ చంద్రికా మాట్లాడుతూ చంద్రబాబును నమ్మి ఓటు వేస్తే పింఛన్, అమ్మఒడి, ఆసరావంటి పథకాలను నిలిపివేస్తాడని జగన్‌కు మాత్రమే ఓటువేసేలా ప్రజలకు వివరంగా తెలియ చేయాల్సిన వలంటీర్లు బాధ్య త తీసుకోవాలన్నారు. మార్కెట్‌చేర్మెన్ సురేంద్ర మాట్లాడుతూ మనకు త్రిమూర్తు ల రూపంలో పెద్దిరెడ్డి కుటుంబాన్ని అందించిన ఘనత ఆ దేవుడు జగనన్న అని అన్నారు. సర్పంచ్ బాషా, ఎంపిటీసి జయరాం మాట్లాడుతూ ఈసారి లక్షోఓట్ల మెజార్టీతో ద్వారకన్న ను గెలిపించాల్సి బాధ్యత మనఅందరిది అన్నారు. సర్పం చులు, ఎంపిటీసీలు, వాలంటీర్లు, కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు లక్ష్మీ నరసింహస్వామి కల్యాణోత్సవం

**లక్కిరెడ్డిపల్లె, 3, ప్రభాతవార్త:**



లక్కిరెడ్డిపల్లె మండలంలోని చౌటపల్లె పంచాయతీలోని రవీంద్ర నగర్ కర్నూతల క్రాస్ వద్ద వెలసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో నేడు ఉదయం అత్యంత వైభవంగా లక్ష్మీ నరసింహస్వామి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కల్యాణోత్సవం 29 సంవత్సరాల నుంచి కమిటీ సభ్యులు అత్యంత వైభవంగా వేద పండితులచే స్వాముల వారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా ఈ కల్యాణోత్సవానికి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, లక్కిరెడ్డిపల్లె మాజీ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డిలు స్వామి వారి కల్యాణోత్స వంలో పాల్గొని పూజలు నిర్వహిస్తారు. అన్నదాన కార్యక్రమం, రాత్రివేళల్లో స్వాముల వారి ఊరే గింపు నిర్వహిస్తారు. రాత్రి వేళల్లో సాసవల చిన్నమ్మ కథ, చెక్కభజన, సాంస్కృ తిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కల్యాణో త్సవానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని కమిటీ సభ్యులు పిలుపు నిచ్చా రు. ప్రతి ఒక్కరూ కల్యాణోత్సవంలో పాల్గొని స్వామి వవారికి కృపకు పాత్రలు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ప్రసాద్ యాదవ్, బాల సుబ్రమణ్యం, నాగేంద్ర, నరసింహ రాజు, శివయ్య, గోపాల్ రవి, వేమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమస్య పరిష్కారమయ్యే వరకు ఉద్యమం ఆగదు



**లక్కిరెడ్డిపల్లె, 3, ప్రభాతవార్త:**

అనంతపురం గంగమ్మ దేవస్థానం ఆస్తుల ఆక్రమణల సమస్యలు పరిష్కారం అయ్యేం తవరకు ఉద్యమం ఆగదని గంగమ్మ తల్లి ఆస్తులు పరిరక్షణ సమితి కన్వీనర్ కొండూరు వెంకట రామరాజు, కోకన్వీనర్ చెంచర్ల ఆంజనేయులు, వీహెచ్‌పీ ప్రఖండ అధ్యక్షులు అంజిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నా 2వ రోజు బుధవారం కొనసాగింది. ఈ సందర్భంగా అనంతపురం గంగమ్మ తల్లి ఆస్తులు భూములను కాపాడుకోవడం కొరకు ఎనిరసన, నిరాహార దీక్షలు చేపడతామని వారన్నారు. ఈ కార్యక్రమానికి సమితి సభ్యులు, తిరుపతి శ్రీరాములు, ఈశ్వరయ్య, వెంకటరమణ, శంకరప్ప, రామయ్య, ఆలయ పూజారులు చెల్లు గంగయ్య, చంద్రబాబు, లక్కిరెడ్డిపల్లె బబీజేపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి కోలకుంట కృష్ణయ్య, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జానం బాలాజీ యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మాదా రమేష్‌రెడ్డి, గాలివీడు మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు పట్టా రామకృష్ణారెడ్డి, బత్తల హరిబాబు, బీజేపీ సీనియర్ నాయకులు హరినాథ్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, ఇతర మండల గంగమ్మ భక్తులు, కార్మికులు దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పరిరక్షణ సమితి సభ్యులు మాట్లాడుతూ ఆలయ భూముల పరిక్షించి గంగమ్మ తల్లి గుడి చుట్టూ ఉన్న ప్రభుత్వ మరియు ఎండోమెంట్ భూములను ముఖ్యంగా గుడికి ఎదురుగా ఉన్న అనంతపురం గ్రామ సర్వే నెంబర్ 300 నందు ఉన్న 5.03 ఎకరాలను ప్రస్తాపూర్ భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకొని వారు నిర్మించుకున్న అక్రమ నిర్మాణాలు వెంటనే తొలగించి ఆ భూమిని గంగమ్మ దేవస్థానానికి అప్పజెప్పకపోతే ఈ దీక్షను గంగమ్మ భక్తులను చైతన్య పరిచి ఉధృతం చేస్తామని అధికారులకు తెలిపారు.

## బిటి కళాశాలను యూనివర్శిటి చేయడం సంతోషకరం

**ఎమ్మెల్యే నవాజ్‌బాషా**



**మదనపల్లె, మే 3 ప్రభాతవార్త :**

రాష్ట్రంలోనే చారిత్రాత్మకంగా పేరుపొందిన బిటి కళాశాలను బెసెంట్ యూనివర్శిటిగా గుర్తించడం అభినందనీయమని ఎమ్మెల్యే నవాజ్ బాషా తెలి పారు. బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజంపేట ఎంపి, లోకసభ పక్షనేత పెద్దిరెడ్డి మిథున్ రెడ్డితో కలసి తాను రెండు రోజుల క్రితం బిటి కళాశాలను యూనివర్శిటిగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి బిటి కళాశాలను యూనివర్శిటి గా ఏర్పాటు చేసేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం సంతోషకరమన్నారు. ఇప్పటికే ఆ కళాశాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా మార్చడం జరిగిందన్నారు. ఎంతో మందికి విద్యాభ్యాసంచేసిన కళాశాలగా గుర్తింపు పొందిన బిటి కళాశాలను యూనివర్శిటి గా గుర్తించడం పట్ల ఆయన ప్రభుత్వానికి మరోసారి అభినందనలు తెలిపారు. జిల్లాలోనే తొలి యూనివర్శిటిగా మదనపల్లె బిటి కళాశాల ఏర్పాటు చేయడం పట్ల తన కల నెరవేరిందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్య మంత్రి ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. ఆయనతో పాటు పూర్వ విద్యార్థులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్‌అజాం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## యూనివర్శిటి గుర్తింపుపై పూర్వ విద్యార్థులు అభినందనలు




**మదనపల్లె, మే 3 ప్రభాతవార్త :**

మదనపల్లె బిటి కళాశాలను యూనివర్శిటిగా గుర్తిస్తూ ముఖ్య మంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేయడంపై కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్య క్షులు మార్పూరి శశిధర్‌నాయుడు, మాజీ అధ్యక్షులు గంగారపు రాం దాస్‌చౌదరి, సెక్రటరీ మధుసూదన్‌రెడ్డిలు అభినందనలు తెలిపారు. ఎంతో చరిత్ర కలిగిన కళాశాలను యూనివర్శిటిగా మార్చేందుకు ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్ బాషా చేసిన ప్రయత్నాలు హర్షనీయమన్నారు. యూనివర్శిటిని త్వరగా ఏర్పాటు చేసేందుకు విధులు, నిధులు వెంటనే మంజూరు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థుల సంఘం గౌరవ అధ్యక్షులు మార్పూరి సుధాకర్ నాయుడు, లీగల్ అడ్వయిజర్ జయనారాయణరెడ్డి, జడ్పిటిసి ఉదయ్ కుమార్, కమిటీ సభ్యులు బోర్‌వెల్ సుధా, సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ

**మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి**

**మదనపల్లె, మే 3 ప్రభాతవార్త :**



మదనపల్లె నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపు తున్నదని మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన స్వగృహం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధం గా నియోజకవర్గ నలుమూలల అభివృద్ధి చేసేందుకు ముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక నిధులు మంజూరు చేశారన్నారు. మదనపల్లె నుంచి తిరుపతికి పోర్‌వే లైన్‌రోడ్డు, మదనపల్లె-మొలకలచెరువు పోర్‌వే లైన్ల రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయడం అభినందనీయ మన్నారు. రాష్ట్రంలోనే ఎంతో చరిత్ర కలిగిన బిటి కళాశాలను యూనివర్శిటిగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయ మన్నారు. జిల్లాలోనే మదనపల్లె బిటి కళాశాలను తొలి యూనివర్శిటిగా గుర్తిం చడం పట్ల ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. మెడికల్‌కళాశాల మంజూరు, కేంద్రవిద్యాలయం మంజూరుకు రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి చూపిన చొరవ ప్రత్యేక అభినంద నీయమన్నారు. చరిత్రలో నిలిచిపోయే సంక్షేమ పథకాలతో పాటు నిర్మాణాత్మకమైన పనులు చేపట్టడం పట్ల ప్రభుత్వానికి ప్రత్యేక అభినం దనలు తెలిపారు.

## బ్రిటీష్ ప్రభుత్వం కంటే బిజెపి దేశానికి హానికరం




**మదనపల్లె, మే 3 ప్రభాతవార్త :**

బ్రిటీష్ ప్రభుత్వం కంటే బిజెపి ప్రభుత్వమే దేశానికి ప్రమాదకర మంటూ సిపిఐ, సిపిఎం, ఏఐటి యుసి, సిఐటియు నాయకులు తెలి పారు. విశాఖ ఉక్కు పరిశ్రమ పరి రక్షణకై కార్మిక సంఘాలు, కమ్యూనిస్టు పార్టీల ఆద్వర్యంలో బుధవారం హెడ్‌పోస్టాఫీసు కార్యాలయం ముందున్న రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు క్రిష్ణప్ప, మురళి, ప్రభాకర్‌రెడ్డి, శర్మ మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణచేయకూడదని, ప్రభుత్వమే గణులను కేటాయించి ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని గత రెండేళ్ళుగా ఉద్యమాలు చేపడుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం భాదాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటీకరణకు ఉక్కు పరిశ్రమను అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు రెడ్డెప్ప, తిరుమల, దేవా, మస్తాన్, శోభ, అనసూయ, రమణ పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**మదనపల్లెక్రైం, మే 3 ప్రభాతవార్త :**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తి తిరుపతి రుయాలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వాల్మీకిపురం మండలం చింతపర్తి పంచా యితీ కోటపల్లెకు చెందిన ఎం.మురళీ(36) స్థానికంగా చిల్లర దుకాణం నిర్వహిస్తున్నాడు. ఈ నేపధ్యంలో గతనెల 29న మదనపల్లె మండలం పోత బోలు పంచాయితీ తురకపల్లె బస్టాప్ వద్ద బస్సుదిగాడు. అనంతరం సిద్దమ్మగారి పల్లెకు నడుచుకొంటూ వెలుతుండగా దారిలో ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో మురళి తీవ్రంగా గాయపడి విషమ పరిస్థితికి చేరుకొన్నాడు. కాగా మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రి నుంచి తిరుపతి రుయాకు తరలించారు. ఈ క్రమంలో బుధవారం పరిస్థితి విషమంగా మారడంతో మృతి చెందాడు. మురళికి భార్య, ఇద్దరు పిల్లలు కలరు. ఈ ఘటనలో బాదిత కుటుంబంలో విషదం అలుముకొంది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు తాలూకా పోలీసులు చెప్పారు.

## ఫ్రీ ఎడ్యుకేషన్‌కు సమయం పొడిగింపు

**- రెండో విడత ఆన్‌లైన్‌లో నమోదు ఏప్రిల్ 6 నుంచి 15 వరకు..**

**కడప ఎడ్యుకేషన్, మే 3, ప్రభాతవార్త:**

విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం 2023-24 విద్యా సంవత్సరానికి 1వ తరగతికి ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య ప్రవేశం కోసం అర్హత గల వారు నమోదు చేసుకోవాలని కడప మండల విద్యాశాఖ అధికారి పాలెం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 6 నుంచి 15వ తేదీ వరకు 2వ విడతకు నమోదు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఏవైనా వివరాలకు మండల విద్యాశాఖాధికారిని, కార్యాలయ సిబ్బందిని, లలేదా మీ పరిధిలోని సచివాలయ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ సెక్రటరీని సంప్రదించాల్సిందిగా తెలిపారు.

## కరవు బత్యం ఒకే విడతలో చెల్లించాలి

**కడప ఎడ్యుకేషన్, మే 3, ప్రభాతవార్త:**

జనవరి 2022 కరవు భత్యం 2.73%ను రాష్ట్ర ఉద్యోగ, పింఛనుదారులకు మంజూరఉ చేస్తూ 66 ఉత్తర్వులు విడుదల చేయడం పట్ల ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శేఖర్ బాబు, కడప, అన్నమయ్య జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు రామసుబ్బయ్య, సీవీ ప్రసాద్, అలీఖాన్, చంగలరెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు. కానీ దీనికి సంబంధించిన జనవరి-2022 నుంచి 23 జూన్ వరకు ఉన్న 16 నెలల బకాయిలనఉ ఒకే విడతలో ఆగస్టు నెలలోనే చెల్లించా లని డిమాండ్ చేశారు. పీఎఫ్ ఖాతాలో జమ చేయాలని, సీపీఎస్ వారికి 90% నగదుగా చెల్లించాలని డిమాండ్ చేశారు. వెంటనే సవరణ ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. గత డీఏల బకాయిలను వెంటనే ఉపాధ్యాయుల ఖాతాలో జమ అయ్యేటట్లు చూడాలని కోరారు. పీఆర్సీ బకాయిలను కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇంకా రెండు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. వీటన్నిటిపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

**కరవు భత్యం లెక్కింపుల పట్టిక ఏపీటీఎఫ్ వెబ్‌సైట్‌లో..**

కొత్త కరవు బత్యం సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వు 10, 12, 16 శాతాల ఇంటి అద్దె అలయన్స్‌కు అనుగుణంగా లెక్కింపుల పట్టిక విద్యా క్రాంతి గాట్ ఇన్ అనే వెబ్‌సైట్‌లో నుంచి దిగుమతి చేసుకొనుటకు వీలుగా ఉంచామని సీవీ ప్రసాద్ తెలిపారు. ఈ పట్టిక నుంచి ఉద్యోగ ఉపాధ్యాయులు తమకు పెరిగిన భత్యం మొత్తం జీతం లెక్కించుకోవచ్చని తెలిపారు.

## ఏమి ఉద్ధరించారని ఇంటింటికి వైసిపి స్టిక్కర్లు

**టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్**

**ప్రొద్దుటూరు మే 3, ప్రభాతవార్త**



రాష్ట్రంలో ఏమి ఉద్ధరించారని ప్రతి ఇంటికి వెళ్లి జగన్ బొమ్మతో కూడిన వైసిపి స్టిక్కర్లు అతికిస్తున్నారని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటన లో వైసిపి అధికారం చేపట్టి నాలుగేళ్లు గడిచినా ప్రజలకు మేలు చేయకపోగా గంజాయి, డ్రగ్స్ అమ్మకాల్లో ఏపీ నెంబర్ వన్ గా నిలిచినందుకా అని ప్రశ్నించారు. దేశంలోనే ద్రవ్యోల్బణం ఎక్కువగా వున్న రాష్ట్రాల్లో ఏపీ ముందున్నం దుకా, మద్యపాన నిషేధం సాకుతో చెత్తరకాలైన స్వంత బ్రాండ్ ల మద్యం, రేట్లు నాలుగింతలు పెంచి అమ్ముతున్నందుకా అని నిలదీ శారు. బాదుడే..బాదుడంటూ కరెంట్ రేట్లు ఏడుసార్లు పెంచి ప్రజల నడ్డి విరిచినందుకా, దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో పెట్రోల్, డీజల్ ధరలు అధికంగా అమ్ముతున్నందుకా, చెత్త మీద కూడా పన్ను వేసి ప్రజలను బాధ పెడుతున్నందుకా అని విరుచుక పడ్డారు. ఆస్తి పన్ను, రిజిస్ట్రేషన్ ఛార్జీలు విపరీతంగా పెంచినందుకా, అమరావతి రైతులను మోసంచేసి మన రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసినందుకా, దాడులు, దౌర్జన్యాలలో దేశంలోనే మన రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో ఉంచినందుకు అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు సక్రమంగా ఇవ్వలేనందుకా, ప్రజలకు చారానా పంచి, వైసిపి నాయకులు బారానా మింగుతున్నందుకే వైసిపి నాయకులు ప్రతి ఇంటికి స్టిక్కర్లు అతికిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో కడప పార్లమెంటరీ టిడిపి వాణిజ్య విభాగపు ఉపాధ్యక్షులు గోమేధికమ్ సుదర్శన్, దేవాంగ సాధికారిక సమితి కన్వీనర్ అంపావతిన సుబ్బు, ఆర్.మహేష్ బాబు లు ఉన్నారు.

## తులసి సేవా సంఘం ఆధ్వర్యంలో నిరాశ్రయులకు అల్పాహారం ఏర్పాటు

**ప్రొద్దుటూరు మే 3, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు పట్ట ణంలో శివాలయం కూడలిలో సుమారు 300 మంది నిరాశ్ర యులకు తులసి సేవా సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు మల్లె పూల తులసి చేతుల మీదుగా బుధవారం అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తులసి సేవా సంఘం ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు అందులో భాగంగా పాదయారులకు నిరాశ్రయులకు అల్పాహారం ఏర్పాటు చేశామన్నారు ప్రజలకు సేవ చేయడంలోనే తనకు సంతోషం కలుగుతుందని భవిష్యత్తులో తన శక్తి ఉన్నంత మేరకు ప్రజలకు సేవ చేయడంలో ముందు ఉంటానని పేర్కొ న్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దలాదులి అనురాధ నాగవేణి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగం

**టిడిపి ఇన్‌ఛార్జి జి.వి. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి**

**ప్రొద్దుటూరు మే 3, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు పుర పాలక సంఘం పరిధిలోని నూత న కూరగాయల మార్కెట్ నిర్మా ణంలో ప్రజాధనం దుర్విని యో గం అవుతున్నట్లు స్పష్టమవు తోందని టిడిపి ఇన్ఛార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి విమర్శిం చారు. బుధవారం ఆయన స్థాని క టిడిపి కార్యాలయంలో విలే కరులతో మాట్లాడుతూ రివర్స్ టెండరింగ్ ద్వారా ప్రజాధనం దుర్విని యోగం కాకుండా చూస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం ప్రొద్దుటూరు పట్టణంలో మాత్రం నూతన కూరగాయల మార్కెట్ నిర్మాణంలో అంచనా వ్యయం కంటే 4.47 శాతం అదనంగా మున్సిపల్ సాధారణ నిధుల నుండి మంజూరు చేసే లా మున్సిపల్ పాలక మండలి తీర్మానం చేసి కాంట్రాక్టర్ కు కట్టబెట్ట డం ప్రజా ధనం దుర్వినియోగం చేయడమేనని తెలిపారు. మున్సిపాలిటీ లో పన్నుల రూపంలో ప్రజలు చెల్లించిన ప్రజాధనం 1 కోటి 85 లక్షల 14 వేల 400 ల రూపాయలు సాధారణ నిధుల నుండి ఖర్చు చేయడం పై ఆయన ప్రశ్నించారు. మార్కెట్ నిర్మాణం పనులు నాణ్యతతో జరి గేలా చూడా ల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. మార్కెట్ నిర్మా ణం నాణ్యత తో చేపట్టకపోతే భావితరాలు క్షమించరని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మార్కెట్ నిర్మాణంపై చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు టిడిపి ప్రభుత్వమని ఏమాత్రం నిర్మాణ పనులు నాణ్యతగా లేకపోతే విజిలెన్స్ తో విచారణ జరిపి స్తామని అవసరమైతే కోర్టుకు వెళతామని హెచ్చరించారు.

## దానాలన్నింటికన్నా అన్నదానం గొప్పది

– మాజీ ఎమ్మెల్యేలు



**రామాపురం, మే 3ప్రభాతవార్త:**

దానాలన్నింటింటికన్నా అన్నదానం గొప్పదని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి, ద్వారక నాథ్‌రెడ్డిలు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన రామాపురంలో మహాభార త యజ్ఞం సందర్భంగా కొండవాండ్లపల్లెకు చెందిన నేర్సుపల్లి వెంకటరామిరెడ్డి ఆయన కుమారుడు రమేష్‌రెడ్డి అన్నదాన కార్యక్రమం భక్తులకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రమేస్‌రెడ్డి, ద్వారకనాథ్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాభారత యజ్ఞంలో పాల్గొన్న వారికి మేలు జరుగుతుందని వారు తెలిపారు. 18 రోజుల పాటు యజ్ఞాన్ని కొనసాగించడం శుభసూచకమని ఈ ప్రాంతమంతా సస్య శ్యామలవుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మార్కెట్ ఛైర్మెన్ రమేష్‌రెడ్డి, సహదేవరెడ్డి, నరేంద్రరెడ్డి, విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి తెలుగుదేశం పార్టీ, క్లస్టర్ గౌడ్, ప్రభాకర్, వెంకట్రామ సురేష్, సురేందర్ రెడ్డి, చిన్నరెడ్డి బాబు, నీలకంతారావు పాల్గొన్నారు.

## విద్య, వైద్యంపై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ



**పులివెందుల రూరల్, మే 3, ప్రభాతవార్త :**

పులివెందుల ప్రాంతీయ ఆసుపత్రి అభివృద్ధి మండలి సమావేశాన్ని బుధవా రం నిర్వహించారు. ఈ సమావేశానికి పాడా ప్రత్యేకాధికారి అనీల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓఎస్డీ మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టి అన్ని వసతులు సమకూరుస్తున్నారన్నారు. ఏరియా ఆసుపత్రికి సంబంధించి అన్నిరకాల వైద్యసేవలకు గాను డాక్టర్లను నియమించారని, ప్రస్తుతం 19మంది సేవలు అందిస్తున్నారన్నారు. ప్రతిరోజు 500మంది రోగులు ఓపీ సేవలు పొందుతున్నారన్నారు. ఈ సంఖ్య 600కు పెంచాలని ఆయన సూచించారు. అలాగే ఆసుపత్రిలో ప్రసవాల శాతాన్ని పెంచాలని, ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజలకు నమ్మకం పెరిగేలా సేవలందించాలన్నారు. రాష్ట్రంలో 54 ఆసుపత్రులుండగా ఈ ఆసుపత్రి పదో స్థానంలో ఉందన్నారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రికి సీ గ్రేడ్ వస్తున్నా ప్రస్తుతం అన్ని వసతులు కల్పించడంతో ఏ గ్రేడ్‌కు చేరిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి, నవీన్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అనాధ వ్యక్తిని ఆదుకున్న వివేకానంద సేవాశ్రమం

**కాశినాయన, మే 03 ప్రభాతవార్త :**



అనాధ మూడు రోజుల క్రితం కడప జిల్లా కలసపాడు మండలంలోని బస్ షెల్టర్‌లో వాలిపోయాడు. అతని అనాధ ధీన పరిస్థితిని గమనించిన స్థానిక వాలంటరీ శ్రావణ్ కుమార్ వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణా రెడ్డికి సమాచారం ఇవ్వడంతో ఆయన తన సతీమణి రామతులసితో కలిసి అతనికి క్షవరం చేసి, స్నానం చేయించి ఆహారం తినిపించి తరువాత వివేకానంద సేవాశ్రమానికి తీసుకువెళ్ళి అతని బాధ వెలకట్టలేనిదని, ఇంత ధీన స్థితిలో అతనికి ఆశ్రయం కల్పించడం తమకు ఎంతో సంతోషకరమైన విషయం అని, ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతటి సేవకైనా మేము సిద్ధంగా ఉన్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. కలసపాడు బస్టాండ్ ఆవరణంలోని స్థానికులు మానవత్వంతో కూడిన వివేకానంద సేవాశ్రమ నిర్వాహకులు పాపిజెన్ని రామకృష్ణా రెడ్డి దంపతుల సేవల పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధన సూచిక ప్లెక్సీలు అందజేత

– లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ సేవలు ఎనలేనివి – సీఐ లింగప్ప




**సంబేపల్లె, మే 3, ప్రభాతవార్త:**

లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారి ఆధ్వర్యంలో సంబేపల్లి పోలీసు స్టేషన్‌కు బుధవారం ట్రాఫిక్ నిబంధనల 25 సూచిక ప్లెక్సీలను అందజేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు మహ్మద్ తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి వారి ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలో ఉన్న బీఎంఆర్ రెస్టారెంట్ అధినేత బి.నాగిరెడ్డి ఆర్థిక సౌజన్యంతో సంబేపల్లె పోలీసు స్టేషన్‌కు ట్రాఫిక్ నియమ నిబంధనలకు ఖమ్మం నుంచి 25 సూచిక ప్లెక్సీలను రాయచోటి సర్కిల్ ఇన్స్పెక్టర్ లింగప్ప షరీఫ్ వారికి అందజేయడం జరిగిందన్నారు. సీఐ లింగప్ప ఎస్ఎండి షరీఫ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని తమ కోసం మీ ఇంటి దగ్గర తమ కుటుంబ సభ్యులు ఎదురు చూస్తూ ఉంటారని దృష్టిలో ఉంచుకొని తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్‌లను ధరించాలని మద్యం సేవించి వాహనాలను నడపరాదని తెలిపారు. లయన్స్ క్లబ్ వారు ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ప్రజలకు ఎక్కడ ఏ అవసరం వచ్చినా మేమున్నామంటూ ముందుకు వచ్చి సహాయం చేస్తున్నారని అందులో భాగంగానే సంబేపల్లికి కూడా ప్రమాదాలు జరగకుండా ప్రమాద సూచిక పరీక్షలు అందజేయడం జరిగిందన్నారు. చిన్నదాత బీఎంఆర్ రెస్టారెంట్ అధినేత లయన్ బి.నాగిరెడ్డికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు మహ్మద్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీఎంఆర్ రెస్టారెంట్ అధినేత లయన్ నాగిరెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తులు పాటించాలని రోడ్డు ప్రమాదాలు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రమాదాలు జరిగితే ఏమీ సమస్యలు తలెత్తుతాయో తెలిపే పలు రకాల పరీక్షలను మా లయన్స్ క్లబ్ ఆ ప్రాజెక్టును ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ లింగప్ప, ఎస్సై షరీఫ్ అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. సూచిక పరీక్షలను ప్రమాదం జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ పెట్టడం వల్ల ప్రజల్లో కొంతైనా మార్పు వస్తున్న ఉద్దేశంతో ఈ ప్లెక్సీలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ తరుపున ప్రజలకు ఉపయోగపడే మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడనాకి మా వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లయన్ వి.హరీష్, చంద్ర, నందిని ట్రావెల్స్ వినోద్‌కుమార్ నాయక్, గంగిరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

– వైసీపీ నాయకులు తోట నాగేశ్వరరావు

**బద్వేలు, మే 03 ప్రభాతవార్త :**



రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యం అని వైసీపీ నాయకులు తోట నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ శంకుస్థాపనతో రాష్ట్రానికే పెద్ద ఎయిర్‌పోర్ట్ రావడం జరుగుతుందన్నారు. దీని వల్ల ఇతర దేశాల నుండి మన రాష్ట్రానికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఢిల్లీ, గోవా, కలకత్తా లాంటి ఎయిర్‌పోర్ట్‌లను తలపించేలా జిఎంఆర్ ఆధ్వర్యంలో నిర్మించడం జరుగుతుందని, 2 సంవత్సరాల లోపలనే నిర్మించాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆదేశించడం, జిఎంఆర్ సంస్థ కూడా త్వరితగతిన నిర్మిస్తామని చెప్పడం సంతోషకరం అన్నారు. బద్వేలు నియోజకవర్గంలో కూడా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడమేగాక అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చి ప్రజలకు అండగా ఉంటున్న నాయకుడు జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. ఎవరెన్ని విమర్శలు చేసినా, ఎంత మంది ఏకమైనా జగన్‌మోహన్ రెడ్డి పాలన అందించడంలో వెనుకడుగు వేయరని, రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే ప్రజలందరూ జగన్ వైపే ఉండాలని వారు కోరారు.

## ఉక్కు మాదే.. హక్కు మాదే... అంటూ రాస్తారోకో




**రాజంపేట అర్బన్, మే 3 ప్రభాతవార్త**

వైజాగ్ ఉక్కు పరిశ్రమను ప్రైవేటు చేతుల్లోకి పోకుండా కాపాడుకునేందుకు ప్రజలు ఉద్యమబాట పట్టాలని సిపిఐ, ఎఐటియుసి పిలుపునిచ్చాయి. బుధవారం కడప – రేణిగుంట జాతీయ రహదారిలో స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద కార్మిక సంఘాల నేతలు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ సహాయ కార్యదర్శి మహేష్, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎంఎస్ రాయుడులు మాట్లాడుతూ నాడు వైజాగ్ ఉక్కు పరిశ్రమ కోసం పెద్దఎత్తున ఉద్యమం జరిగిందని, ఫలితంగానే నాడు కాపాడుకోగలిగామని ఇప్పుడు కూడా అంతకంటే పెద్దస్థాయిలో ఉద్యమం జరిగితే తప్ప ఉక్కు పరిశ్రమను కాపాడుకోలేమని పేర్కొన్నారు. అందుకే ఉక్కు పరిశ్రమ సాధన కోసం ప్రతిఒక్కరు ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జగన్‌మోహన్‌రెడ్డి సర్కార్ ఉక్కు పరిశ్రమకు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కనీసం శాసనసభలో తీర్మాణం చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి పట్టణ కార్యదర్శి సికిందర్, సిఐటియు నేత నరసింహా, జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గాలి చంద్ర, కాటంశెట్టి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పోలీసులు ఉక్కు పాదం

– ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి

**ఓబులవారిపల్లె, మే 3, ప్రభాతవార్త:**

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పోలీసులు ఉక్కుపాదం మోపి ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజా సంఘాల దళిత నాయకులు పోలీసు అధికారులను కోరుతున్నారు. అంతేకాకుండా కొన్ని మండలాల్లో నాటు సారా, బెల్టు షాపులు, పాన్ మసాలా, హాన్స్, గుట్కా, పేకాట తదితర చట్టవ్యతిరేక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపాలని అలాగే కొందరు కొన్ని చోట్ల హాన్స్ అమ్ముతున్నా బెల్టు షాపుల్లో ప్రభుత్వ మద్యం విక్రయిస్తున్నా వారి వద్ద నుంచి ఆమ్యామ్యాలు పుచ్చుకొని చూసీ చూడనట్లు మద్యం సరఫరా చేస్తున్న వారి వద్ద నుంచి ముడుపులు ముట్టుకొని వదిలేస్తున్నారనే విమర్శలు మెండుగా ఉన్నాయి. ప్రత్యేకించి ఓబులవారిపల్లె మండలంలో కొంత మంది కానిస్టేబుల్లు ఈ విషయాలు తెలిసినా వారి వద్ద నుంచి ముడుపులు తీసుకొని వారికి వదిలేస్తూ ఎక్కడా ఏమీ జరగనట్లు వ్యవహరిస్తున్నారని ప్రత్యక్ష సాక్షుల సమాచారం. ఇప్పటికైనా పోలీసులు తీరు మార్చుకొని ప్రజల సమస్యలు చర్చల ద్వారా న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి. స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో సమాధానం చెప్పకుండా కసురుకోవడం, వారిని దుర్భాషలాడడం మానుకొని ఫ్రెండ్లీ పోలీసులకు అద్దం పట్టినట్లు వ్యవహరించాలని దళిత నాయకులు, సీపీఎం నాయకులు పోలీసులను కోరుతున్నారు.

## హ్యూమన్‌రైట్స్ జిల్లా ఛైర్‌పర్సన్‌గా వాణి

**రాజంపేట అర్బన్, మే 3 ప్రభాతవార్త :**




అన్నమయ్య జిల్లా సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్‌రైట్స్ ఛైర్‌పర్సన్‌గా డి.వాణిని నియమించారు. ఈ మేరకు జాతీయ ఛైర్మన్ డాక్టర్ కె.విజయ్‌కుమార్ నియామక పత్రాన్ని పంపినట్లు వాణి పేర్కొన్నారు. జిల్లాలో మానవహక్కుల పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తామన్నారు. మహిళల హక్కులు, వారి సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. అంకితభావంతో మానవహక్కుల పరిరక్షణ కోసం పాటు పడతానన్నారు.

## గ్రామ వార్డు వాలంటీర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**జమ్మలమడుగు, మే 3, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు మండలంలోని శేషారెడ్డిపల్లి, సున్నపురాళ్లపల్లె, గూడెం చెరువు గ్రామ పంచాయతీలో ఖాళీగా ఉన్న మూడు గ్రామ వార్డు వాలంటీరు పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని జమ్మలమడుగు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు. ఈనెల 5, 6 తేదీల్లో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు.

## ప్రజాసేవలో జగన్‌కు తిరుగులేదు

### ప్రతిపక్షాలు ఉత్తిత్తి ఆరోపణలే : ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వేకోడూరు రూరల్, మే 3 ప్రభాతవార్త**

ప్రజాసేవలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తిరుగులేదని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం స్థానిక వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 5 కోట్ల ప్రజల ఆశాజ్యోతిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలోని 69 వేల కుటుంబాలు ప్రజా మద్దతు పుస్తకం ద్వారా ఎంపికయ్యారని అన్నారు. రాష్ట్ర తెలుగుదేశంపార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తనయుడు నారా లోకేష్ పాదయాత్ర కాదని, కేవలం అది విహార యాత్ర అని ఆయన అన్నారు. ముఖ్యంగా జగన్‌మోహన్‌రెడ్డిపై కొన్ని ప్రజా సంఘాలు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ద్వారా కోట్లాది మంది ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జైకొట్టారని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ప్రతిపక్షపార్టీ, జనసేన తోక పార్టీలన్ని కట్టుకథలతో కాలయాపన చేస్తున్నాయని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలు మరువరానివని అన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి రాష్ట్ర ప్రజలకు మధ్యవర్తిత్వం లేకుండా అనూహ్యరీతిలో ప్రభుత్వ పథకాలను పార్టీలకతీతంగా నిర్వహించడం



గొప్ప విషయమని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటికి వె ళ్లినా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాల పట్ల ఉన్నత భావాలతో రాష్ట్ర ప్రజలు ఉన్నారని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు, తోక పార్టీలు కొంతమంది పనికట్టుకుని వైఎస్ కుటుంబంలో జరిగిన వివేకానందరెడ్డి హత్యకేసును పలు విమర్శలకు తావిచ్చేవిధంగా రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో 5 కోట్లమంది ప్రజలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంటే పడిపోతున్నారని అన్నారు. ఎన్నికల్లో ఎప్పటికైనా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరుగులేని మెజారిటి రాబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంజం సుకుమార్‌రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, వైసిపి నాయకులు, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి, గునిశెట్టి రమేష్, సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, రామక్రిష్ణ, శ్రీరామ్‌వినోద్, గోపి, దార్ల చంద్రశేఖర్, యజ్ఞం చంద్రశేఖర్‌లతో పాటు సుధాకర్‌రాజు, బుల్లెట్ శివ, రమణారెడ్డి, దొంతిరెడ్డి రాజారెడ్డి, మల్లు క్రిష్ణారెడ్డి, సిద్దయ్య, వైఎస్ కరిముల్లా, ఆనాల కవితా చెంగల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుప్తా ఫౌండేషన్ సేవలు సంతోషకరం

– మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి



**బద్వేలు అర్బన్, మే 03 ప్రభాతవార్త :**

సామాజిక సేవలో గుప్తా ఫౌండేషన్ సేవలు సంతోషకరం అని మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం గుప్తా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొలపర్తి హేమంత్ గుప్తా ఆధ్వర్యంలో ఫౌండేషన్ డైరెక్టర్ ముంతల సురేష్ జన్మదిన సందర్భంగా మైదుకూరు రోడ్‌లోని చలివేంద్రం వద్ద సుమారు 300 మందికి పైగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకటకృష్ణారెడ్డి చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ గుప్తా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 4 సంవత్సరాలుగా వేసవి కాలంలోనే కాకుండా నిరంతరాయంగా ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు. కరోనా సమయంలో కూడా నిరుపేద ప్రజలకు అనేక రకాలుగా చేయూతనిచ్చేందుకు గుప్తా ఫౌండేషన్ ఎంతగానో కృషి చేసిందన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమన్నారు. అనంతరం ముంతల సురేష్‌కు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మున్సిపల్ కమీషనరుకు గుప్తా ఫౌండేషన్ కొలపర్తి హేమంత్ గుప్తా, ముంతల సురేష్ సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముంతల వెంకటేష్, సాయి, ఉదయ్, వంశీ, కిషోర్, మోహన్, నాని, రామకృష్ణ, పవన్, సాయిరాం, తరుణ్, లోకేష్‌తో పాటు పలువురు గుప్తా ఫౌండేషన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

### 300 మందికి మజ్జిగ వితరణ :

అపోలో హాస్పిటల్‌లో పనిచేసే మునగ లక్ష్మీ ప్రసన్న కుమార్ జన్మ దిన సందర్భంగా బుధవారం వారి సోదరుడు మునగా గోవిందు కుమార్ చేతుల మీదుగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ మెంబర్ జొన్నలగడ్డ సుధాకర్, ఆర్యవైశ్య ప్రముఖులు ముచ్చర్ల సుధాకర్‌ల చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉరిమి నాగేంద్ర, నేలపాటి బాబుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## నల్ల గంగమ్మ తల్లి తిరుణాలకు రావాలని ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీలకు ఆలయ కమిటీ ఆహ్వానం



**రాయచోటి,మే 3ప్రభాతవార్త:**

రాయచోటి నియోజకవర్గం సంబేపల్లి మండలంలో వెలసిన నల్ల గంగమ్మ తల్లి జాతరకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిని జిల్లా కలెక్టర్ గిరిషా పిఎస్, ఎస్పీ గంగాధ ర్‌రావులను ఆలయ కమిటీ ఆహ్వానించింది. ఈనెల 5వ తేదీ జరిగే తిరుణాల నిర్వహణతో సంబేపల్లి శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయ ప్రాశస్త్యం దశ దిశలా వ్యాప్తి చెందాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరిషా ఎస్పీ గంగాధర్‌రావులు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరిషా, ఎస్పీ గంగాధర్‌రావులను వారి కార్యాలయాల లో ఆలయ ఈవో కొండారెడ్డి, సర ్పంచ్ అంచల రామచంద్రలు కలిసి ఆహ్వా నించారు. ఈనెల 5వ తేదీ శుక్రవారం జరగనున్న తిరుణాలలో పాల్గొనాలని ఆహ్వానించారు. తిరుణాల నిర్వహణ ఏర్పాట్లపైన చర్చించారు. దాతలు, భక్తులు సమిష్టి కృషితో తిరుణాలను విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరిషా, ఎస్పీ గంగాధర్‌రావులు

## పక్కదారికి తరలిన ముగ్గురాయిని రికవరీ చేయండి

**ఓబులవారిపల్లె, మే 3, ప్రభాతవార్త:**

అక్రమంగా ఇటీవల సీసీ కెమెరాల కళ్లు గప్పి వేల టన్నులు ముగ్గురాయి తరలించడం వెనక ఎవరున్నది నిగ్గు తేల్చి రికవరీ చేయాలని రాష్ట్ర ఉన్నతాధికారులు, ఏపీఎండీసీ ఎండీ ఆదేశించినట్లు సమాచారం. ఏది ఏమైనా ఇంటి దొంగల హస్తం ఉండడంతోనే భారీగా ముగ్గురాయి పక్కదారి మళ్లింపు జరిగిందని అధికారుల విచారణలో తేటతెల్లం అయినప్పటికీ కొందరి రాజకీయ నాయకులు, అధికారుల ప్రమేయం ఉండడంతో వాటిని బయటకు పొక్కకుండా గోప్యంగా ఉంచుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఓ ఉన్నతాధికారి హస్తం ఉండడంతో ఏపీఎండీసీ విజయవాడ అధికారులు సస్పెండ్ అవుతారనే ఆరోపణలున్నాయి. అక్రమంగా తరలిని ముగ్గురాయి నిగ్గు తేల్చి విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టి దోషులు ఎంతటి వారైనా శిక్షించాలని ప్రజలు, నాయకులు, కార్మికులు, అధికారులు కోరుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పెంచలకోనకు 12 ప్రత్యేక బస్సులు ఏర్పాటు

– డిఎం శ్రీనివాసరావు



**బద్వేలు అర్బన్, మే 03 ప్రభాతవార్త :**

బద్వేలు నుండి పెంచలకోనకు ఈ నెల 4వ తారీఖు నుండి 6వ తారీఖు వరకు 12 ప్రత్యేక స్పెషల్ బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్టీసి డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బద్వేలు ప్రాంత ప్రజలు పెంచలకోనలోని స్వామివారిని దర్శించుకునేందుకు 12 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రయణికులందరూ శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## అంగన్వాడి భవనాలను పరిశీలించిన మేడా విజయశేఖర్‌రెడ్డి



**నందలూరు, మే 3 ప్రభాతవార్త**

నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతీలోని అంగన్వాడి సెంటర్ 2, 3లను సందర్శించారు. కొన్ని పత్రికల్లో వస్తున్న కథనాలకు ప్రభుత్వ అధికారులు, నాయకులు స్పందించకపోవడం, కొంతమంది స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకొనిపోవడంతో స్పందించిన ఆయన బుధవారం సాయంత్రం నాగిరెడ్డిపల్లెలోని అంగన్వాడి 2,3 సెంటర్లను పరిశీలించి అక్కడున్న సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడటం జరిగింది. అనంతరం మేడా విజయశేఖ ర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ సమస్యలకు రెండు మూడు రోజుల్లో తన సొంత నిధులతోనే అంగన్వాడి సెంటర్లకు సంబంధించిన చెట్లను పూర్తిగా తొలగించి రోడ్డు మార్గాన్ని వేయిస్తామని, దారిలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చేందుకు అయ్యే ఖర్చు, దానికి వేసే కంచెకు తాను భరిస్తానని తెలపడం జరిగింది. ఈ రెండు అంగన్వాడీల గురించి గత వారం రోజుల ముందు పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికి సంబంధిత అధికారులు కాని, స్థానిక రాజకీయ నాయకులు కాని స్పందించకపోవడం చాలా దురదృష్టకరమని ఆయన అన్నారు. చిన్నపిల్లలు చదువుకునే ఈ సెంటర్లలో తగిన భద్రత ఏర్పాట్లు చేయకపోవడం వల్ల ఎన్నో సమస్యలు వస్తాయని వాటిని తొలగించేదిశగా తాను ఈ నిర్ణయం తీసుకున్నానని మేడా విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడా పెద్దబాబు, మిత్రమండలి మండల యూత్ అధ్యక్షులు పఠాన్‌మేహర్‌ఖాన్, షేక్ మహ్మద్‌రఫీ, మురళీ, మన్యం నాగరాజు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, అంగన్వాడి సెంటర్ ఆయా విజయమ్మ, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎల్‌ఓలతో తహసీల్దార్ సమావేశం

**ఓబులవారిపల్లె, మే 3, ప్రభాతవార్త:**



రాబోయే ఎన్నికలకు సంబంధించి బీఎల్‌ఓలతో బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పీర్‌మున్నీ సమావేశమై ఎన్నికల లిస్టును పరిశీలించారు. ఎవరైనా ఎన్నికల లిస్టులో మార్పులు, చేర్పులు ఉంటే సరిచేసుకోవాలని ఎక్కడా ఎలాంటి అవకతవకలకు, తప్పులకు తావులేకుండా నిష్పక్షపాతంగా బీఎల్‌ఓలు వ్యవహరించాలన్నారు. అన్ని విధాలా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎన్నికల లిస్టు ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్, సీనియర్ అసిస్టెంట్ సదానంద, ఆర్ఐ రామ్మోహన్, వీఆర్వోలు భాస్కర్, పెంచలయ్య, శివప్రసాద్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్‌లో రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి

–ఏఎన్ఎంల సమావేశంలో కలెక్టర్ గిరీషా పిఎస్

**రాయచోటి, మే 3 ప్రభాతవార్త:**



ఎన్‌సిడీ -సీడీ సర్వే వచ్చే వారంలోగా 80 శాతం పూర్తి కావాలని ఏఎన్ఎంలను జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. బుధవారం అన్నమయ్య జిల్లా కేంద్రం, రాయచోటి పట్టణంలోని ఎస్ఎన్ కాలనీ డా.వై.యస్.ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ సందర్శించి ఓపి, మందుల నిల్వ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ.... అర్బన్ ఏరియాలలో ఎన్‌సిడీ -సీడీ సర్వే సరిగా జరగడం లేదని, వచ్చేవారం కల్లా పురోగతి కనిపించాలన్నారు. ఎన్‌సిడీ -సీడీ సర్వే ఎంత పెండింగ్ ఉంది ఎంత చేయగలుగుతారు. వంటి వివరాలను అడిగి తెలుసుకుని ఎన్‌సిడీ -సీడీ సర్వే యాప్ ను నిశితంగా పరిశీలించారు. పార్వతమ్మ, ఖదిరునిషా, కావేరి ఏఎన్ఎంలు 80 శాతం పైగా చేయడంతో వారిని కలెక్టర్ అభినందించారు. వాలింటర్ లతో కలిసి ఇంటింటికి వెళ్లి సర్వే పూర్తి చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్యం పైన అవగాహన కల్పించాలన్నారు. అలాగే అందరి హెల్త్ ఐడి తప్పకుండా జనరేట్ చేయాలన్నారు. ఐడి జనరేట్ కావడం వల్ల ఎక్కడైనా వారి వైద్య వివరాలు తెలుస్తాయన్నారు. తద్వారా వారికి మెరుగైన ట్రీట్మెంట్ ఇవ్వచున్నారు. అలాగే హిమోగ్లోబిన్ మీటర్ ఇస్తామన్నారు. అనిమిక్ ఉన్నవాళ్ళకు సకాలంలో టాబ్లెట్లు ఇచ్చి హిమోగ్లోబిన్ శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. హిమోగ్లోబిన్ పరీక్షలు తప్పులు లేకుండా పకడ్బందీగా చేయాలన్నారు. డయాబెటిస్, హైపర్ టెన్షన్ పేషెంట్లను తరచూ అవగాహన కల్పించడంతోపాటు ట్రీట్మెంట్, మందులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. ఏఎన్ఎం ఫీడ్ బ్యాక్ తప్పనిసరిగా గ్రీవెన్స్ ఇవ్వాలని సూచించారు.ఈ సమీక్షలో డిఎంహెచ్ ఓ డాక్టర్ కొండయ్య, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భార్యపై భర్త దాడి

– కడప టుటౌన్‌లో వరకట్న వేధింపుల కేసు

**కడప క్రైం, మే 3, ప్రభాతవార్త:**

కడప నగరంలోని టుటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో వక్కలపేటలో సచివాలయం37/1లో అడ్మినిస్ట్రేటర్‌గా పని చేస్తున్న ఓనమ్ నాగలక్ష్మిపై గత నెల 24న ఆమె భర్త ఆంజనేయులు దాడి చేశారు. బాధితురాలు నాగలక్ష్మి ఫిర్యాదు మేరకు కర్నూలుకు చెందిన ఆంజనేయులు, మైదుకూరుకు చెందిన తనకు 2012లో వివాహమైందని పిల్లలు లేరని తన భర్త రోజూ మద్యం సేవించి వచ్చి వేధింపులకు గురి చేసేవాడని వరకట్న వేధింపుల కోసం దాడి చేసేవాడని పేర్కొంది. ఈ క్రమంలోనే తాను విధుల్లో ఉండగా వచ్చి దాడి చేశారని తెలిపింది. ఈ మేరకు కడప టుటౌన్ సీఐ సయ్యద్ హాసం ఆదేశాల మేరకు ఎస్సై జయరాములు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ది డీటెయిలింగ్ మాఫియా సర్వీస్ ప్రారంభం

**కడప వైద్యవిభాగం, మే 3, ప్రభాతవార్త:**



కడప నగరం పాత బైపాస్ ఆర్టీసీ కాలనీ సమీపంలో బుధవారం ది డీటెయిలింగ్ మాఫియా సర్వీస్ సెంటర్‌ను ముఖ్య అతిథులు కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, ఆర్టీసీ ఛైర్మన్ ఎ.మల్లికార్జున రెడ్డి ప్రారంభించారు. సర్వీస్ సెంటర్ యజమానులు ఎ.మోపు నాథ్‌రెడ్డి, ఎ.మోపునాథ్‌రెడ్డి మహేశ్వర్ రెడ్డి, నేషనల్ సేల్స్ మేనేజర్ పాపారావు మాట్లాడుతూ తమ సర్వీస్ సెంటర్ నందు అత్యాధునిక వసతులతో సర్వీస్ అం దించడం జరుగుతుందని తెలిపారు. కోటింగ్ షరామిక్ కోటింగ్, గ్లాస్ ఫిలిమ్స్, స్టీమ్ కార్ వాష్, గ్లాస్ ఫిలిమ్స్ కార్ డ్రైక్లినింగ్, నానో కోటింగ్, పెయింట్ ప్రొటెక్షన్ పిలిమ్, రబ్బింగ్ పోలీస్, ఇంజిన్ కోటింగ్, అండర్ బాడీ కోటింగ్ తదితర సౌకర్యాలు రూ.500 నుంచి రూ.2లక్షల వరకు సర్వీస్ ఉందని తెలిపారు.